
గర్మిళ్ల: మంచిర్యాలలో నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి


సిర్పూర్(టి): నామినేషన్ దాఖలు చేస్తున్న రావి సునీత


ఖానాపూర్ నియోజకవర్గంలో..

# 11 నామినేషన్లు

- ఉమ్మడి జిల్లాలో మొదటి రోజు దాఖలైనవి..
- అత్యధికంగా నిర్మల్ నియోజకవర్గంలో
- ఖాతా తెరవని బోథ్, ఆసిఫాబాద్

| నియోజకవర్గం | నామినేషన్లు |
|---|---|
| ఆదిలాబాద్ | 1 |
| బోథ్ | 0 |
| నిర్మల్ | 3 |
| ముథోల్ | 2 |
| ఖానాపూర్ | 1 |
| మంచిర్యాల | 1 |
| బెల్లంపల్లి | 1 |
| చెన్నూర్ | 1 |
| ఆసిఫాబాద్ | 0 |
| సిర్పూర్ | 1 |

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థుల నుం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలైంది. మొత్తంగా 10 నియోజకవర్గాల్లో కలిపి 11 దాఖలయ్యాయి. ఖానాపూర్ నుంచి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కుతాటి విజయ తన నామినేషన్ దాఖలు చేశారు. ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా అన్నం దేవేందర్ నామినేషన్ వేశారు. బోథ్ లో ఒక్కటీ నమోదు కా లేదని రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. మంచిర్యాలలో విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లపల్లి సురేశ్ తన నామినేషన్ మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రా ములుకు అందజేశారు. నిర్మల్‌లో మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రత్నకల్యాణి తెలిపారు. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి తన సతీమణి కవితతో కలిసి రెండు సెట్ల నామినేషన్లు దా ఖలు చేయగా, ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి షేక్ హైదర్ ఒక నామినేషన్ దాఖ లు చేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ముథోల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నారాయణ రావు పాటిల్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్ రెడ్డి కి అందజేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా సోగాల సంజీవ్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తుకు సమర్పించారు. సిర్పూర్ నియోజవకర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావి శ్రీనివాస్ తరపున ఆయన సతీమణి రావి సునీత రిటర్నింగ్ అధికారి దీపక్ తివారీకి ఒక నామినేషన్ సెట్ అందజేశారు. బెల్లంపల్లిలో బీజేపీ అభ్యర్థి అమరాజుల శ్రీదేవి తన నామినేషన్ ప్రతాన్ని ఎన్నికల అధికారి రాహుల్‌కు అందజేశారు.

*-ఎదులాపురం/బోథ్/ఉట్నూర్/ నిర్మల్ టౌన్ /ముథోల్/గర్మిళ్ల /బెల్లంపల్లి/చెన్నూర్/సిర్పూర్(టీ), నవంబరు 3*


ఆదిలాబాద్ నియోజకవర్గంలో..


నిర్మల్ నియోజకవర్గంలో..


మాట్లాడుతున్న రాంనాథ్ కేకన్

## సత్ప్రవర్తనతో మెలగాలి

- వివాదాలకు దూరంగా ఉండాలి
- మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్

మందమర్రి, నవంబర్ 3: నేర ప్రవృత్తి కలిగిన వారు తమ ప్రవర్తనను మార్చుకొని సత్ప్రవర్తనతో కుటుంబాలతో కలిసి జీవనం సాగించాలని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మందమర్రి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా పాత నేరస్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎక్కడైనా గొడవలకు దిగితే ఉపేక్షించేది లేదని నేర ప్రవృత్తి వీడకపోతే పీడీ యాక్టు తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుటామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, హరిశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

మందమర్రి, నవంబర్ 3: పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గురువారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన కుమ్మరి సమ్మయ్య తన బైక్ పై మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. గ్రామంలో కొంత కాలంగా సమ్మయ్య బెల్ట్‌షాప్ నడుపుతున్నట్లు తెలిపారు. అతడి వద్ద రూ.26,670 మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# భద్రత కట్టుదిట్టం


రిటర్నింగ్ అధికారితో మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్, నవంబర్3: నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆసిఫాబాద్‌లో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ సురేశ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి దాసరి వేణుతో నామినేషన్లకు సంబంధించిన పలు విషయాలపై మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు భారీకేడ్లు ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ, వాంకిడి సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

### నామినేషన్ కేంద్రం సందర్శన

గర్మిళ్ల, నవంబర్ 3: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి పట్టణ సీఐ ముస్కె రాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే లోపలికి వెళ్లేందుకు అనుమతి ఉంటుందని, అందుకు నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

నామినేషన్లు సకాలంలో ధాఖలు చేయాలి...


నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతి రెడ్డి

సిర్పూర్(టి), నవంబర్ 3: శాసనసభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తమ నామినేషన్లను సకాలంలో దాఖలు చేయాలని సిర్పూర్(టీ) రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఈ నెల 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సిర్పూర్(టీ) రిటర్నింగ్ అధికారి, లేదా సహాయ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15న తేదీ మధాహ్నం 3 గంటల లోపు అభ్యర్థి లేదా ప్రతిపాదితుడి ద్వారా సమర్పించాలని సూచించారు. అదే విధంగా నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియామవళికి లోబడి ఉండాలని, నామినేషన్ ధాఖలు చేసే సమయంలో కేంద్రానికి 100 మీటర్ల దూరం నుంచి 5 మందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఒక్కో అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు.

## జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకుల రాక

నస్పూర్, నవంబర్ 3 : జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు నస్పూర్‌లోని సింగరేణి అతిథి గృహానికి రాగా శుక్రవారం వారికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, డీసీపీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌లు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నియమించిన వ్యయ పరిశీలకులు జిల్లాలోని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సంబంధిత ప్రచార ఖర్చులను పర్యవేక్షిస్తారని తెలిపారు. చెన్నూరు బెల్లంపల్లి నియోజకవర్గాలకు అశోక్‌కుమార్ , సుతార్, మంచిర్యాల నియోజకవర్గానికి అజయ్ , గౌతమ్‌లు వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


ఎన్నికల వ్యయ పరిశీలకులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

## బస్సు నడిపించాలని వినతి

జైపూర్, నవంబర్ 3: పెద్దపల్లి జిల్లా మంథని డిపో నుంచి సుందిళ్ల బ్యారేజీ మీదుగా చెన్నూర్‌కు బస్సు నడుపాలని జైపూర్ మండలంలోని శివ్వారం, వేలాల, పౌనూర్ గ్రామాల సర్పంచ్‌లు శుక్రవారం మంథని డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. మంథని మీదుగా కిష్టాపూర్, వేలాల, కుందారం, గోపాలపూర్, పౌనూరు, శివ్వారం, దుబ్బపల్లి, పొన్నారం, సాకెపల్లి, ఆల్‌గామ, ఒత్కలపల్లి, బీరెల్లి, గంగారం, అంగ్రాజ్‌పల్లి, సుబ్బరాంపల్లి, కత్తెరశాల, చెన్నూర్ వరకు సుమారుగా 15 గ్రామాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ గ్రామాల వారు వివిధ పనుల నిమిత్తం మంథనికి వెళ్తుంటారని ఆయా గ్రామస్తుల సౌకర్యార్థం బస్సు నడిపించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆవిడపు గణేశ్, సారయ్య, పాపిరెడ్డి, లక్ష్మణ్, గ్రామస్తులు ఉన్నారు.